క్లుప్తంగా

రేషన్ కార్డుకు ఈ-కేవైసీ తప్పనిసరి

బచ్చన్నపేట: రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతీ ఒక్క కుటుంబ సభ్యులు తప్పకుండా ఈ-కేవైసీ చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ కార్డు కలిగి ఉన్న వారి కుటుంబ సభ్యులు ఆయా రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి వేలిముద్రలను పెట్టి ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు.

పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిచారు. బుధవారం గ్రామాల్లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీలను నిర్వహించారు.

చెక్‌డ్యాం నిర్మించాలి

జఫర్‌గఢ్: ఆకేరు వాగుపై చెక్‌డ్యాంను నిర్మించాలని తిడుగుకు చెందిన రైతులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని హనుమకొండలో బుధవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. శ్రీరాములు నవీన్, అకెశ్వరపు హరిప్రసాద్, మాదరపు యాకయ్య, గోపు సోమయ్య, బజ్జూరి కృష్ణమూర్తి, చంద భాస్కర్, బండి యాదగిరి, వాసం రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అభినందనీయం

కొడకండ్ల: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు గ్రీన్‌కో సంస్థ జీలేష్ పవర్ ప్లాంట్ యాజమాన్యం చేయూతనివ్వడం అభినందనీయమని ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సీఎస్ఆర్ జీఎం శరత్‌చందర్‌రావు, ఏజీఎం భాషా, ప్లాంట్ మేనేజర్లు వాక ప్రసాద్, పి.వెంకటేశ్వర్లు, సీహెచ్.ప్రభాకర్ గ్రీన్‌కో ఫౌండేషన్ ద్వారా కొడకండ్ల ప్రాథమిక పాఠశాలకు రూ.49 వేల విలువైన కలర్ ప్రింటర్, జారుడు బల్ల, ఉయ్యాల, రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.1.9 లక్షల విలువైన మినరల్ వాటర్ ప్లాంట్, కలర్ ప్రింటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విజయలక్ష్మి, అమరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి చేయూతనిస్తున్న గ్రీన్‌కో యాజమాన్యం, సిబ్బందిని అభినందిస్తూ భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు విజయనిర్మల, రమ, గ్రీన్‌కో సిబ్బంది బి.నరేష్, మురళీ, కృష్ణుడు, భానుచందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన

బచ్చన్నపేట: ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని, అందుకు అన్ని గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. బుధవారం మండలంలోని కొడవటూర్‌లో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి రూపాచైతన్య, బీఎల్‌ఓలు, ఓటర్లు, ప్రజలు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

దేవరుప్పుల: ఈ నెల 23 వ తేదీ నుంచి మంత్రి దయాకర్‌రావు చేపట్టిన తండాబాటను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల సమన్వయకర్తలు బస్వ మల్లేషం, పల్ల సుందర్‌రామిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కడవెండి రెవెన్యూ పరిధి పొట్టిగుట్టతండాలో గ్రామ అధ్యక్షుడు రవి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధికార ప్రతినిధి సుడిగెల హన్మంతు, సర్పంచ్ శంకర్.వర్కింగ్ మండలప్రెసిడెంట్ రాంసింగ్, గణేష్ , కిషన్ ,వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

చిల్పూరు: తన వ్యవసాయ భూమే అయినప్పటికి దారి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలంటూ బుధవారం రైతు పోలీసులను ఆశ్రయించాడు. బాధిత రైతు తెలిపిన వివరాలు.. మల్కాపూర్‌కు చెందిన కట్ట రాజుకు గ్రామ శివారులో సర్వేనంబర్ 71/ఏలో 2 ఎకరాల 12 గుంటల వ్యవసాయ భూమి ఉంది. ఇదే నంబర్‌లో కట్ట బీరయ్య, కట్ట చేరాలుకు భూమి ఉంది. గతంలో తాము వీరికి భూమిని అమ్మే సమయంలో తమ వ్యవసాయ భూమికి వెళ్లేందుకు దారి వదిలి విక్రయించామని తెలిపాడు. ఇటీవల తమ భూమిలోంచి దారి లేదంటూ బెదిరిస్తుండగా సర్పంచ్‌కు ఫిర్యాదు చేసినా రావడం లేదని, ఈ విషయంలో తనకు న్యాయం చేసి దారి ఇప్పించాలని పోలీసులను కోరినట్లు తెలిపాడు.

వివాహిత అదృశ్యం

నర్మెట: మండలంలోని ఇసుకబాయితండా ఆవాసప్రాంతం సంగడి తండాకు చెందిన సునావత్ అరుణ తన ఇద్దరి కూతుర్లు సంజన, అనస్విక‌తో కలసి సోమవారం రాత్రి నుంచి అదృశ్యమైనట్లు ఎస్సై గైకాడి అనిల్ కుమార్ మంగళవారం తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశామని, ఆచూకి తెలిసినవారు ఎస్సై 8712 685204, స్టేషన్ 8712 685033, సీఐ 8712685203 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు



బచ్చన్నపేట: గణేశుని వద్ద పూజ చేస్తున్న జిల్లా ఉపాధ్యక్షుడు బీరప్ప



జనగామ రూరల్: స్నేహ యూత్ విఘ్నేశ్వరుడితో మంచాల రవీందర్ తదితరులు



నర్మెటలో..



నేతి సంకల్ప్, బీరప్పగడ్డ



చత్రిక, సాయినగర్, జనగామ

జనగామ రూరల్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని విశ్వహిందూపరిషత్ నాయకుడు మంచాల రవీందర్ అన్నారు. బుధవారం గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వివిధ మండపాలను సందర్శించారు. స్నేహా యూత్ ఆధ్వర్యంలో భారీ గణపతిని సందర్శించారు. కార్యక్రమంలో ప్రేమ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలి

బచ్చన్నపేట: విఘ్నాలు ప్రారదోలే విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలోని వినాయకుల వద్ద ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అంతరించి పోతున్న హిందూత్వాన్ని అందరికి అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. దేవున్ని పూజిస్తే ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, నాయకులు దొంతుల చెంద్రమౌళి, బేజాడి సిద్దులు, జూకంటి గణేష్, గద్ద రాజు పలువురు పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న బొజ్జగణపయ్య

నర్మెట: పలుగ్రామాలలో ఏర్పాటు చేసిన బొజ్జగణపయ్యలు భక్తులచే ఘనమైన నవరాత్రి పూజలు అందుకుంటున్నారు. పలుయువజన సంఘాల, ఆలయకమిటీల ఆధ్వర్యంలో మూడోరోజు పూజల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. పూజల్లో కమిటీ అధ్యక్షుడు గోపగోని సతీష్‌గౌడ్, సభ్యులు గోపగోని రేవంత్, ఉదయ్, కార్తీక్, సాయికిరణ్, ఆదిత్య, శ్రావణ్, ప్రజ్ఞాపురం ప్రశాంత్, గుంగోని బాలరాజు, వడ్లకొండ అజయ్, మడికొండ నరేష్, శివనాథ్, రాజేష్ పాల్గొన్నారు.

మహా అన్నదానం

దేవరుప్పుల: మండల కేంద్రంలోని చౌరస్తాలో గణేశ్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని బుధవారం మహా అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, జోగేశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు బొందుగుల సోమయ్య , గోడిశాల మల్లేష్, సందీప్, సారంగపాణి, మహేందర్ పాల్గొన్నారు.

పేదల పెన్నిధి సీఎం కేసీఆర్

బచ్చన్నపేట: రాష్ట్రంలోని నిరుపేదల పెన్నిధి కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లికి చెందిన గీతా కార్మికుడు ప్రభాకర్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన వైద్యానికి రూ.1.50 లక్షల ఎల్‌ఓసీని సీఎం కేసీఆర్ సహకారంతో మంజూరీ చేయించి, బాధితుడి కుమారుడు రాకేష్‌కు అందించానని తెలిపారు. ఉదయ్, రాజు, అజయ్, చిరంజీవి, రాకేష్, హరి, పలువురు తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ అందజేస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



తరిగొప్పుల: మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

తరిగొప్పుల: దేశ ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును కల్పిస్తూ మహిళలకు పెద్దపీట వేసినందుకు మోదీకి రుణపడి ఉంటారని అన్నారు. జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు మైపాల్, నాయకులు వెంకటేష్, అరవింద్, ప్రవీణ్, సంపత్, శ్రీకాంత్, రాజు, సతీష్, సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

నర్మెట: మండలంలోని పలుగ్రామాల్లో నవరాత్రుల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గణనాథులను బీజేపీ నాయకులు బుధవారం దర్శించుకుని పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్ మహిళాబిల్లు ప్రవేశపెట్టిన ప్రధాని నరేంద్ర మోదీ ఫ్లెక్సీకి బుధవారం క్షీరాభిషేకం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు , జిల్లా కార్యదర్శి సాక్కం అనిల్ కుమార్, అసెంబ్లీకన్వీనర్ నవీన్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అఫ్జల్, సీనియర్ నాయకులు కొన్నె రాజు, భూత్ అధ్యక్షుడు చెవులరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్లపై అవగాహన

రఘునాథపల్లి: ఓటర్లు తమ ఓటు హక్కును ఏ విధంగా వినియోగించాలనే విధానంపై బుధవారం రఘునాథపల్లి పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు ఈవీఎం, వీవీ ప్యాట్ల మిషన్లపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ పురం యుగేందర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీవీ ప్యాట్ ఓటింగ్ పరికరం ఓటింగ్ వేయడంలో ఎలా ఉపయోగపడుతుందో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పోకల శివకుమార్, ఆర్ఐ బలరాం, బీఎల్ఓలు ద్యావర దీప, నరేష్, శేఖర్, అరుణ, గ్రామ పెద్దలు దుబ్బాక నాగేష్, పోరెడ్డి రాఘవరెడ్డి, రాయపురెడ్డి పాల్గొన్నారు.



వీవీ ప్యాట్, ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు

విఘ్నేశ్వర విగ్రహం నిమజ్జనం



స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక పోలీస్ క్వార్టర్స్‌లో వినాయక చవితి పర్వదినం సందర్భంగా నెలకొల్పిన గణనాథుడి విగ్రహాన్ని మూడు రోజుల ప్రత్యేక పూజల అనంతరం బుధవారం సాయంత్రం నిమజ్జనం చేశారు. ఘన్‌పూర్ రిజర్వాయర్‌లో సీఐ రాఘవేందర్ స్వయంగా విఘ్నేశ్వర ప్రతిమను నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయం ప్రకారం తమ పోలీస్‌క్వార్టర్స్‌లో విఘ్నేశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, మూడు రోజుల పాటు పూజలు చేపట్టిన అనంతరం నిమజ్జనం చేసినట్లు తెలిపారు.

కార్మిక సంఘాల నిర్వీర్యానికి పాలకుల కుట్ర

దేవరుప్పుల: అసంఘటిత కార్మికుల హక్కుల సాధన కోసం పాటుపడే ట్రేడ్ యూనియన్లను నిర్వీర్యం చేసేందుకు పాలకులు నిరంతర కుట్రలు చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి, జనగామ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని అఖిల గార్డెన్‌లో ఏఐటీయూసీ పరిధి భవన నిర్మాణ, హమాలీ కార్మిక సంఘం మండల నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. ఓట్ల రాజకీయం కోసం, ఆఖరికి ఆయా పార్టీలు ట్రేడ్ యూనియన్లను ఏర్పాటు చేస్తూ హక్కుల కోసం పోరాటం చేయకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడిగా గణిపాక ఆగయ్య, హమాలీ సంఘం అధ్యక్షుడిగా కొడిశాల శీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు యాకూబ్, బెజుగం ఎల్లయ్య, పైండ్ల సుధాకర్, ఎడ్ల సోమనారాయణ, భిక్షపతి, రాములు, ఎం నరసింహ, గడ్డం రవి పాల్గొన్నారు.



సమావేశంలో రాజారెడ్డి తదితరులు

మోడల్ సబ్‌స్టేషన్‌కు కృషి

చిల్పూరు: రాజవరంలో ట్రాన్స్‌కో సబ్ స్టేషన్‌ను మోడల్ సబ్ స్టేషన్‌గా తీర్చి దిద్దేందుకు కృషిచేయనున్నట్లు స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ హుస్సేన్‌నాయక్ అన్నారు. మండలంలోని రాజవరం ట్రాన్స్‌కో సబ్ స్టేషన్‌ను ఏఈ రమేశ్‌తో కలిసి సరఫరా, ఇబ్బందులు, సిబ్బంది పనితీరు, లాబుక్కును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నందున రైతులు ఇక ఆటోమెటిక్ స్టాటర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు. ఈ సబ్ స్టేషన్‌ను మోడల్ సబ్ స్టేషన్‌గా తీర్చి దిద్దితే ఐటీఐ చేసిన విద్యార్థులకు ఇక్కడ శిక్షణ పొందే అవకాశం ఉంటుందని ఆదిశలో ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. లైన్‌లలో లూజు వైర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండాలని అన్నారు.



రాజవరం సబ్‌స్టేషన్‌లో సరఫరాను పరిశీలిస్తున్న డీఈ హుస్సేన్‌నాయక్

ఆరోగ్యంపై జాగ్రత్త తీసుకోవాలి

బచ్చన్నపేట: ఆరోగ్యంపై తగు జాగ్రతలు అందరూ తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి. మనోరమ అన్నారు. బుధవారం మండలంలోని ఆలింపూర్‌లో కిశోర బాలికలకు రక్త పరీక్షలను చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్త హీనత చాలా ప్రమాదకరమని అందుకే అందరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, విజయలక్ష్మి, వినోద, ఏఎన్ఎంలు మమత, సంపూర్ణ, రజిత, ఆశాలు స్వప్న, ప్రమీల పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వాన్ని యువత బలపర్చాలి



దేవరుప్పుల: మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, మిత్రయూత్ సభ్యులు

దేవరుప్పుల: ప్రాంతీయ పార్టీ నుంచి జాతీయ పార్టీగా విస్తరింస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని యువత బలపర్చాలని మంత్రి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం సీతారాంపురానికి చెందిన బీజేపీ యువత, మిత్ర యూత్ సభ్యులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగాపడిన తెలంగాణకు విముక్తి చేసిన మాదిరి మన రాష్ట్ర అభివృద్ధి ఆదర్శంగా తీసుకునేలా బీఆర్ఎస్ దిక్సూచి కానున్నదన్నారు. బీఆర్ఎస్ మాజీ పార్టీ మండల అధ్యక్షుడు మొలుగూరి రమేష్ బస్వ మల్లేష్, సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

పాలకుర్తి: మండలంలోని వావిలాలకు చెందిన మాజీ సర్పంచ్ అనపర్తి ఉపేంద్రతో పాటు ముఖ్య నాయకులు బుధవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో చేరారు. కాగా, వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. పసునూరి నవీన్ తదితరులు ఉన్నారు.

స్థల విరాళం

పాలకుర్తి: మండలంలో ముదిరాజ్‌ల కోసం సమావేశ ఏర్పాటు చేసుకునేందుకు స్థలం ఇవ్వాలని వారు మంత్రి దయాకర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. రాములు, ఎల్లయ్య, లక్ష్మణ్ ఉన్నారు.

సత్తయ్య మృతి పార్టీకి తీరని లోటు

కొడకండ్ల: నర్సింగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నూనెముంతల సత్తయ్య మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సత్తయ్య ఆకస్మిక మృతి వార్త తెలుసుకుని మంత్రి దయాకర్‌రావు బుధవారం గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసి కుటుంబానికి సంతాపాన్ని తెలిపారు. అలాగే ఏడునూతుల గ్రామానికి చెందిన కుదురుపాక రాములు మృతి చెందగా కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ యాకయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామోజీ, రాజిరెడ్డి ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

జాబ్ మేళా పేరుతో నిరుద్యోగులకు మోసం

పాలకుర్తి టౌన్: నిరుద్యోగుల మేలా పేరుతో బహుజన యువతీ, యువకులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బానిసలుగా మార్చి మోసం చేస్తున్నడని బహుజన సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పడమటింటి భాస్కర్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. మెగా జాబ్ మేళా పేరుతో రామ్‌రాజ్ బట్టల షాపులో అమ్మేటటువంటి పనిలో పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు.

తప్పుడు ప్రచారం మానుకోవాలి

పాలకుర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని వారు బీఆర్ఎస్‌లో చేరితే కాంగ్రెస్ పార్టీ నుంచి చేరానని తప్పుడు ప్రచారం మానుకోవాలని వావిలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోల వేణు అన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ బీఆర్ఎస్ వారిని బీఆర్ఎస్‌లో చేర్చుకుంటూ నాయకుల మెప్పు కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి చేర్చుకున్నట్లు గొప్పలు చెబుతున్నారని విమర్శించారు.

నియామకం

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన దొంత శ్రీనివాస్‌ను జాతీయ చేనేత ఐక్యవేదిక మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు సంఘం నియోజకవర్గం ఇన్‌చార్జ్, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్ బుధవారం ప్రకటించారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జఫర్‌గఢ్: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి కోరారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రఘునాథ్‌పల్లిలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు సోకే వివిధ వ్యాధులపై రైతులకు అవగాన కల్పించారు. గోపాల మిత్రలు ఎస్ రమణాచారి, ఎండి అయాస్. రాజు, రాజేష్, జగ్గమాల్, రైతులు పాల్గొన్నారు.

జమ ఖర్చులు విధిగా రాయాలి

బచ్చన్నపేట: పంచాయతీ రికార్డుల్లో జమ, ఖర్చులను విధిగా కార్యదర్శులు రాయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. బుధవారం తమ్మడపల్లిలో ఆయన పర్యటించి పల్లె ప్రగతి పనులను పరిశీలించి జీపీ రికార్డులను తనిఖీ చేశారు. సర్పంచ్ కవిత, సౌజన్య జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

కవితను కలిసిన విజయ

చిల్పూరు: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు అని బీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు, మండలంలోని మల్కాపూర్ గ్రామ నివాసి ఎడవెల్లి విజయ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను ఆమె మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా బిల్లు కవిత పోరాటమే

బచ్చన్నపేట: మహిళా రిజర్వేషన్ బిల్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితమేనని తెలంగాణ జాగృతి మాజీ మండల అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో కవిత నివాసంలో మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి పూల బొకేను అందించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా మహిళలు ఎదురు చూస్తున్న రిజర్వేషన్ బిల్లు త్వరలో పార్లమెంట్‌లో ఆమోదం పొందనుందని, దీంతో మహిళలందరి కల సాకారం కాబోతుందని అన్నారు.

కేంద్ర మాజీ మంత్రిని కలిసిన ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పరిశీలకులుగా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి దీపా దాస్మున్సిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులపై ఆమెకు ఇందిర వివరించారు. అదేవిధంగా ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజును ఇందిర మర్యాదపూర్వకంగా కలిశారు.

కడియంను కలిసిన వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని హనుమకొండలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడియంకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పుస్తకాల పంపిణీ

చిల్పూరు: 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు వంద శాతం గణితంలోని అన్ని ఏరియాలలోని సమాచారాన్ని గణిత కీలక భావనల పుస్తకం అందిస్తుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సంపత్ అన్నారు. చిన్నపెండ్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం గణిత ఉపాధ్యాయుడు మురళీధర్ రూపొందించిన హైలెట్స్ ఆఫ్ హైస్కూల్ మ్యాథమెటిక్స్ పుస్తాకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.

విద్యార్థికి స్కూల్ ఫీజ్ అందజేత

జనగామ రూరల్: మండలంలోని సిద్దెంకి గ్రామానికి చెందిని పుప్పాల బీరయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, మృతుడి కుమారుడు చదువు నిమిత్తం దాత జంగా వెంకట నర్సింహారెడ్డి మానవతా హృదయంతో రూ.16 వేల ఫీజు పాఠశాలకు అందజేశారు.

పౌష్టికాహారం విస్మరిస్తే అనేక అనర్థాలు

దేవరుప్పుల: పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే అనేక అనర్థాలను చవిచూడాల్సి వస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి సూచించారు. బుధవారం పెద్దమడూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.

జయప్రదం చేయండి

రఘునాథపల్లి: కల్లు గీత కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 22న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని కల్లు గీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి కుర్ర రాజుగౌడ్ పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని ఖిలాషాపూర్‌లో సంఘం నాయకులతో కలిసి ఆయన మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. కల్లుగీత కార్మిక సంఘం నాయకులు గౌరవ అధ్యక్షుడు బాల్నె రాజయ్యగౌడ్, బండమీది వెంకన్న, రంగు మురళి, కుర్ర పాపయ్య, శంకరయ్య, భాస్కర్, నాగయ్య, కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజుగౌడ్


స్వీపర్‌కు చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్న షాజహాన్ అనే మహిళా స్వీపర్‌కి వేతనం చాలక పడుతున్న ఇబ్బందులను గుర్తించి వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి తనవంతుగా నెలకు రూ.1,000 అందిస్తానని హామీనిచ్చి తక్షణమే ప్రస్తుత నెలకు నైజవెయ్యి అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఉన్నంతలో గ్రామ అభివృద్ధికి, పేదలకు చేయూత కోసం శాయశక్తులా పనిచేస్తానన్నారు. ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




దిక్కుతోచని స్థితిలో పేద కుటుంబం

కొడకండ్ల: పెద్దదిక్కును కోల్పోవడంతో నిరుపేద కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. మండలంలోని రేగులకు చెందిన కొత్తగట్టు యాకయ్య (గోపాల్) కుటుంబం కూలీనాలి చేసుకొంటూ జీవనం సాగిస్తుంది. అనారోగ్యంతో బాధపడుతూ ఎంజీఎంలో చికిత్స పొందుతూ నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. మృతుడు యాకయ్యకు భార్య, కుమారుడు, కుమార్తెలున్నారు. కుమారుడు విఘ్నేష్ గతేడాడి అవుతాపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి స్కూల్‌టాపర్‌గా నిలువగా హైదరాబాద్‌కు చెందిన అనాథ విద్యార్థి గృహం సంస్థ ఇంటర్మీడియట్ చదివిస్తుంది. యాకయ్య భార్య కూలీ పనులు చేసుకొంటుండగా ఉండటానికి కనీసం ఇల్లు లేక గుడిసె వేసుకొని జీవనం సాగిస్తోంది. పెద్ద దిక్కును కొల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబాన్ని ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



సాయం చేయాలని వేడుకొంటున్న కుటుంబీకులు

వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం



జనగామరూరల్/నర్మెట/బచ్చన్నపేట/స్టేషన్‌ఘన్‌పూర్/లింగాలఘణపురం: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం దీక్షలను నాయకులు సందర్శించి మాట్లాడారు. పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న దీక్ష 12వ రోజుకు చేరుకుంది. లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ చేసేవరకు పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ శ్యాం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.